To. The Hon. Secretary. Electricity Regulatory commission (Telangana) Hyderabad.

For perusal
Secretary
Member/T
Member/F
Chairman

TSERC, HYDERABAD
INWARD
15 MAY 2017
No. 543
Signature

# విద్యుత్ బిల్లులు - ప్రజల ఇక్కట్లు

విద్యుత్‌శాఖలు విద్యుత్ బిల్లులు తయారీ విధానాన్ని గందరగోళ పరిచినవి.విద్యుత్ బిల్లులు చేస్తున్న వుద్యోగులే తమచేతిలో వున్న యంత్రాలు లేకుంటే బిల్లులు చేయటానికి గందరగోళపడే పరిశ్చితి. మరి సామాన్యుల సంగతేమిటి పరిశీలించండి సాధారణంగా ఒకే పట్టిక (టేబుల్) ఆధారంగా టెలిస్కోపిక్ విధానంలో బిల్లులు చేసేవారు. కిరణ్ కుమార్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా వుండగా 100 యూనిట్ల వరకు చార్జీలు పెంచవద్దంటే విద్యుచ్ఛక్తిశాఖలు 100 యూనిట్ల వరకు ఒక పట్టిక (టేబుల్) మిగిలిన వారందరికీ ఒక పట్టిక తయారు చేసిరి .అవి పెరుగుతూ రెండురాష్ట్రాలలో 5 లేక 6 పట్టికలు అయినవి ప్రస్తుతము తెలంగాణా రాష్టాంలో 3 పట్టికలు వున్నవి. వాటిని ఒకే పట్టికచేసి టెలిస్కోపిక్ విధానంలో బిల్లులు చేయాలి అప్పడే ప్రజలకు న్యాయం జరుగుతుంది

ప్రస్తుతమున్న విధానంలో 100 యూనిట్లు దాటితే రు 127=50

200 〃 〃 రు॥ 240=00 అదనంగా చెల్లించవలసివస్తుంది.

*101 వ యూనిట్ చార్జి రు॥ 131-80లు, - 201యూనిట్ చార్జి రూ॥ 247-20 అవుతుంది.*

ప్రజలకు మేలు చేయటానికి నెలరోజులు మించిన పిదప బిల్లు చేస్తే దామా షాప్రకారం నెలకెన్నియూనిట్లు అయతే ఆటేబుల్ ప్రకారం బిల్లు చేయమని ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ ఆదేశించింది. సంతోషము-ఈ పద్దతి మనపక్క రాష్ట్రాలలో టెలస్కోపిక్ విధానాన్ని ఆచరిస్తూకూడ 20 సంవత్సరాల నుండి ఆచరిస్తున్నారు.

నెల రోజులలో పల బిల్లు చేసినప్పడుకూడ దామా షాప్రకారం నెల రోజులకు ఎన్ని యూనిట్లు లెక్కతేలుతుందో ఆ టేబుల్ ప్రకారం బిల్లు చేస్తున్నారు. అప్పడు బిల్లు పెరిగి పోతోంది ఏమిటి చేయాలి.

ఉదహారణకు- 35 రోజులకు 210 యూనిట్లు కాలితే నెలకు (30రోజులకు)180 యూనిట్లకు రు674=00 అవుతుంది అదనంగా కాలిన 30 యూనిట్లకు కూడ మిగిలిన 30యూనిట్లకు యూనిట్‌కు రు4-30 చోపున రు129=00 కలిపి మొత్తం 803=00 చార్జి చేస్తారు-

అదే 25 రోజులకు 175 యూనిట్లు కాలినపుడు బిల్లు చేయటానికి వస్తే దామా షాప్రకారం నెలకు 210 యూనిట్లు అవుతుంది కనుక L.T.I(B)II ప్రకారం రు 875=00అవుతుంది. అంటే ఒక నెలలో 210 యూనిట్లకు రూ॥ 803 లు అయితే మరుసటినెలలో 175 యూనిట్లకు రూ॥ 875/-లు అవుతుంది దీనికి చార్జీలు అదనం. ఈ విధానంలో చేస్తున్న బిల్లులు చూచి ప్రజలు ఆశ్చర్యపోయి వుద్యోగులను ప్రశ్నించి ఖంగారు పెడుతున్నారు.

కనుక దయతో ఒకే టేబుల్ (పట్టిక)ను వుంచి టెలిస్కోపిక్ విధానాన్ని అమలు చేయాలి విద్యుత్ శాఖలలోని అధిక సంఖ్యాక ఉద్యోగులు సైతం ఇదేకోరుకుంటున్నారు.

| 2016-17 ఆర్థిక సంవత్సరానికి రిటైల్ సరఫరా చార్జీల షెడ్యూల్ | | | |
|---|---|---|---|
| వినాయోగదారుని విభాగం | ఎనర్జీ యూనిట్ | ఫిక్స్‌డ్/డిమాండ్ ఛార్జీలు (రూ॥/కెడబ్ల్యు/ హెచ్‌పి./కెవిఎ/నెల | ఎనర్జీ చార్జీలు (రూ॥లు/ యూనిట్) |
| ఎల్.టి./గృహావసరం | | | |
| ఎల్.టి.1(ఎ)నెలకు 100యూనిట్ల వరకు | | | |
| మొదటి 50 యూనిట్లు | కె.డబ్ల్యు. హెచ్ | 0.00 | 1.45 |
| 51 -100 | కె.డబ్ల్యు. హెచ్ | 0.00 | 2.60 |
| ఎల్.టి.1(B)(i)నెలకు 100 యూనిట్లపైన మరియు 200 యూనిట్లవరకు | | | |
| మొదటి 100 యూనిట్లు | కె.డబ్ల్యు. హెచ్ | 0.00 | 3.30 |
| 101 -200 | కె.డబ్ల్యు. హెచ్ | 0.00 | 4.30 |
| ఎల్.టి.1(B)(ii) నెలకు 200 యూనిట్లపైన | | | |
| మొదటి 200 యూనిట్లు | కె.డబ్ల్యు. హెచ్ | 0.00 | 5.00 |
| 201 - 300 | కె.డబ్ల్యు. హెచ్ | 0.00 | 7.20 |
| 301 - 400 | కె.డబ్ల్యు. హెచ్ | 0.00 | 8.50 |
| 401 - 800 | కె.డబ్ల్యు. హెచ్ | 0.00 | 9.00 |
| 800పైన | కె.డబ్ల్యు. హెచ్ | 0.00 | 9.50 |

ప్రజలందరికీ అవసరమైన విద్యుత్ విషయంలో అల్లకల్లోలాలు, అమోమయాలు వద్దు ప్రతి నాయకుడు ప్రతి ప్రజాప్రతినిధులు, ప్రతి మంత్రి ప్రతి ఉద్యోగి, ప్రతి పౌరుడు ఈ విషయంలో స్పందించాలి పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియావారు తెలియజెప్పాలి కంప్యూటర్ పరిజ్ఞానం వున్నవారు ఎలక్ట్రానిక్ పరికరాలలో స్పందించండి.

రెండు తెలుగు రాష్ట్రాలలో అవసరమైన చర్యలు తీసుకో బడాలి ప్రజలకు మేలు జరగాలి.

భవదీయుడు.

**P.S.R. కృష్ణ ప్రసాద్**
# 5-5-23/24 (445), Sangeeth Nagar, Kukatpally,
Hyderabad-500072
Cell. 8096008077

101. Sai Ram Srinidhi Garden.